# శ్రీ గణేశ తత్త్వము

వ్యాఖ్యాత. కాశీభట్ల సత్యనారాయణ



శ్రీ రాఘవేంద్ర




**నార్చితో హి గణాధ్యక్షో**
**యజ్ఞాదౌ యత్సురోత్తమాః**
**తస్మాద్విఘ్నం సముత్పన్నం**
**తత్క్రో ధజ మిదం ఖలు.**

ఓ దేవతలారా! యజ్ఞాది యందు గణాధ్యక్షుడు పూజింప బడలేదు. కాన విఘ్నము పుట్టినది. ఇది విఘ్నేశ్వర క్రోధము వలన ఉత్పన్నమైనది–ఇది బ్రహ్మావాక్కు.

యజ్ఞమనగా – సేవించుట

ఎవరిని ఏ రూపముగా సేవింపవలెనో అలా సేవించుటకు యజ్ఞమని పేరు. అది వైదికమైనది కావచ్చు. లేదా సామాజిక స్పృహతో కూడిన సంఘ సేవా పరాయణమైనది కావచ్చు.

వైదిక యజ్ఞాలు భిన్నభిన్న నామాలతో ఉన్నట్లే లౌకిక యజ్ఞాలు కూడా మానవ సేవా రూపమైన అన్నదాన, గృహదాన, వస్త్రదాన, భూదాన, జలదాన, విద్యాదానాది యజ్ఞాలుగా అనేక విధాలు కావచ్చు. మనం ఏదైనా ఒక మహాకార్యాన్ని నిర్వహించినప్పుడు దానితోపాటు సమాజ సేవను కూడా ఆలోచిస్తాం. గొప్ప కార్యాల చివరలో



*Sr3 Sri Ganesha Tatvam Finals (GW) 2016*

అన్నదానాదు లిటువంటివే. కుటుంబహితంతో పాటు సమాజహితం కోసం పాటుపడటమనేది మనకు పరంపరగా వస్తూన్న సర్వ సత్కార్యాలలోనూ కనబడుతుంది. కనుక ఋషి సంప్రదాయ రూపమైన ఈ భూమియందు ప్రతి విషయం ఆధ్యాత్మిక దృష్టితో చూడబడుతుంది.

అలా చూడటం వలన ప్రయోజనమేమిటి అంటే –

త్యాగలక్షణం ఏర్పడటం అని చెప్పాలి. తనకున్న దానిలో ఇంకొకనికి పంచగలటం. ఈ పంచగలగటమనేది భౌతిక, మానసిక పరిస్థితుల రెంటి మీదా ఆధారపడి ఉంటుంది. భౌతికస్థితి ఎలా ఉన్నా మానసిక స్థితిలో మంచి మార్పు రావాలి. దానికి సంస్కారం అవసరం. అటువంటి మంచి సంస్కారాల్ని కలిగించగడానికే ఈ వ్రతాలు.

మానసిక సంస్కారం మంచిదైతే భౌతిక విషయాలు త్యాగానికి అడ్డురావు.

అటువంటి సంస్కారాలను నాలో వృద్ధి చేయమని ఈ వ్రతాలు. అప్పుడేమవుతుంది –

మనం సమాజానికి ఉపయోగిస్తాం. మనం మనకోసమూ ఉపయోగిస్తాం. నిజానికి మనం మనకోసం ఉపయోగించడమనేది ఆధ్యాత్మిక జ్ఞానమున్నప్పుడే సాధ్యమవుతుంది. అది ఉంటే మధ్యలో విఘ్నాలు లేకుండా సమాజానికి ఉపయోగిస్తాం.




శివుడు గజాసుర సంహారానికి వెళ్ళి గజాసురుని అనుగ్రహించి బ్రహ్మ విష్ణ్వాదులతో కలిసి కైలాసానికి బయలుదేరాడు. అదే సందర్భంలో పార్వతిదేవీ అభ్యంగన స్నానం చేస్తూ ఆ నలుగు పిండితో ఒక బాలరూపాన్ని తయారుచేసింది. ఆ తరువాత ఆ బొమ్మకు ప్రాణం పోయాలని అనిపించింది.

ఈ సంకల్పం కలగడానికి కారణం కూడా వినాయకుడే. ఆయన శక్తి సృష్టినుండి ఆవిర్భవింపదలచాడు.

అందుకని

ప్రాణంపోసి వస్త్రాభరణాదులతో అలంకరించి ద్వారానికి అడ్డంగా నిలబెట్టి లోనికి ఎవ్వరిని రానీయవద్దని చెప్పింది. అంతలో దేవగణ సహితుడై శివుడు వచ్చాడు. ఆ బాలుడు అడ్డగించాడు. దేవతలెదిరించి ఆ బాలుని తేజస్సులో కలిసిపోయారు. శివుడు త్రిశూలంతో అతని శిరస్సును ఖండించి లోనికి వెళ్ళటం జరిగింది. విషయాన్ని గ్రహించిన పార్వతి కోపించింది. ఆమె కోపం అనంతమైన ప్రళయ కారణమైంది. శివుడామెను శాంతింపజేసి ఆ బాలుని శిరస్సును అన్వేషించాడు. అది సృష్టిలోనే అదృశ్యమైందట.

అదికూడా వినాయక సంకల్పమే.

అప్పుడు ఉత్తరాభిముఖంగా నిద్రిస్తున్న గజ శిరస్సును ఖండించి తెచ్చి బతికించి ప్రాణ ప్రతిష్టను చేశారు.

ఇప్పుడు భగవానుడు గజాననుడైనాడు. అనగా సృష్టి లయములకు కారణమవుతున్నాడు.

అయితే భగవానుడు పార్వతీదేవి యొక్క భౌతిక పదార్థంతో పుట్టడమేమిటి!

ఇది యోగ సంప్రదాయానికి సంబంధించిన విషయం.

వేద శాస్త్ర పురాణాదులు భక్తి ముక్తులకు సాధనములైన అనేక విషయాలను తెలియజేశాయి. ఇవి ఉపాసనా పద్ధతిలో కానీ, అర్చనా పద్ధతిలో కానీ రహస్యంగా చెప్పబడ్డాయి.

**పరోక్ష ప్రియ ఇవ హి దేవాః ప్రత్యక్ష ద్విషః**

దేవతలు విషయాన్ని పరోక్షంగా చెప్పడానికే అంగీకరిస్తారు కానీ, ప్రత్యక్షంగా చెప్పడానికి ఒప్పుకోరట. వేదమునకు కూడా ఇదే ఇష్టమైన పద్ధతి, ఎందుకని –

మనం తెలుసుకోదలచిన విషయాల మీద మనయందు ప్రశ్న పుట్టాలి. దానికి ఆలోచన, వివేకము, జిజ్ఞాస, అన్వేషణ తోడుకావాలి. అప్పుడు ప్రత్యక్షానుభవం కలుగుతుంది.

యోగ సంప్రదాయంలో

ఈ శరీరమందు మొల నుండి తల వరకూ ఆరు చక్రాలున్నాయని చెప్పబడింది. వాటిని పద్మాలని కూడా అంటారు.




వేదాలు దాని ననుసరించి ఉపనిషత్తులు కూడా మనకు రెండు రకాల ఉపాసనా విధులను బోధించాయి. సహజంగా మనం నిర్గుణ ఉపాసనకు సంబంధించిన వాళ్ళమే అయినా –

ఆ స్థితికి చేరడానికి సాధనగా అంటే, అలవాటుగా సగుణ ఉపాసనను, అంటే భక్తి, ఆరాధన వంటి పద్ధతులను చూపించాయి. ఈ స్థితిలో హిందువులమైన మనకు ఆ మాటకు వస్తే కృతజ్ఞత లక్షణంగా కల సర్వమానవాళికి అనగా – ప్రపంచంలోని సర్వమతాల వారికి ప్రధాన ఉపాస్య దైవాలు –

సూర్యచంద్ర అగ్నులు. ఎందుకని ?

ఒకరు (సూర్యుడు) మన చైతన్యానికి

ఒకరు (చంద్రుడు) మన వికాసానికి

ఒకరు (అగ్ని) మన జీవధారణకు కారకులు. అయితే నిజానికి చంద్రాగ్నులు కూడా సూర్యునిలో అంతర్భాగమైన తేజో రూపాలు కనుకనే –

**ఉతైనం గోపా అదృశన్నదృశన్నుదహార్యః**

**ఉతైనం విశ్వాభూతాని సదృష్టో మృడయాతినః**

కైలాసవాసియగు రుద్రుడు సర్వప్రాణులు తనను చూచుటకు శక్యులు కాదు కనుక, సర్వప్రాణులకు దర్శనీయుడగుటకై ఆ రుద్రుడే ఆదిత్యునిగా దర్శనమిస్తున్నాడు.

ఇక్కడ గోప శబ్దం విద్యాగంధం లేనివారనే అర్థంలో వాడబడింది. వేదవాక్కుని పరిరక్షించే పండితులని కూడా భావం. వారూ ఆ సూర్యుని అలాగే ఉపాసించాలి.

**నక్షత్ర గ్రహతారాణామధిపో విశ్వభావనః**
**తేజసామపి తేజస్వీద్వాదశాత్మా నమోఽస్తుతే**
**బ్రహ్మేశానాచ్యుతేశాయ సూర్యాయాదిత్య వర్చసే**
**భాస్వతే సర్వ భక్షాయ రౌద్రాయ వపుషే నమః**

అని శ్రీమద్రామాయణంలోని ఆదిత్య హృదయం కీర్తిస్తున్నది. కనుక మన భావన ఎట్టిదో సిద్ధి అట్టిది అని యోగ రహస్యం చెబుతున్నట్లుగా సూర్యాది ప్రత్యక్ష రూపాల్ని మన ఉపాసనకు లక్ష్యంగా శ్రుతి అనుగ్రహించింది ఏమని -

**ప్రజాకామోవై ప్రజాపతిః సతపోఽతప్యత**
**సతపస్తప్త్వాసమిథునముత్పాదయతే రయించ**
**ప్రాణం చేతి, ఏతౌ మే బహుధా ప్రజాఃకరిష్యత ఇతి**
**ఆదిత్యో హవై ప్రాణో రయిరేవ చన్ద్రమా**
**రయిర్వా ఏతత్సర్వం**
**యన్మూర్తం చామూర్తం చ**
**తస్మాన్మూర్తి రేవ రయి**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sri+Ganesa+Tattvamu**

* * *